

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

w. suryaa.com


suryachitramagazine@gmail.com

శుక్రవారం14 ఫిబ్రవరి 2025

# మా అవార్డులు మావే...







చిత్ర పరిశ్రమ, ప్రభుత్వం మధ్య విభేదాలు తీరేలా లేవు. ఇప్పటికే కొనవూపిరి మీద సత్సంబంధాలు కొనసాగుతుండగా.. ఇప్పుడు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తీసుకున్న నిర్ణయంతో మళ్లీ లొల్లి మొదటికొచ్చినట్లుగా మారింది. సర్కారుకు

# మా అవార్డులు మావే...

వ్యతిరేకంగా ఫిల్మ్? ఛాంబర్? ప్రత్యేక అవార్డులను ప్రకటించుకున్నది. తమ అవార్డులు తమకే అన్నట్టుగా నిర్ణయం తీసుకున్నది. ఈ లెక్కన గద్దర్? అవార్డులను చిత్ర పరిశ్రమ పక్కన పెట్టింది. ఇప్పటికే గద్దర్? అవార్డులపై ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి తొలి వివాదం మొదలైన విషయం తెలిసిందే. ఇదే అంశంపై ఇప్పుడు ఫిల్మ్? ఛాంబర్? తీసుకున్న నిర్ణయం మళ్లీ ఆజ్యం పోసినట్లుగా మారింది.

**గద్దర్? కాదు.. ఫిల్మ్?**
**తెలుగు సినిమా పుట్టిన రోజున అవార్డ్? ఫంక్షన్?**
**ఇక నుంచి ప్రతి ఏటా ఫిబ్రవరి 6న వేడుకలు**
**ఇప్పటికే గద్దర్? అవార్డులను వ్యతిరేకించిన టాలీవుడ్?**

## ఏటా అవార్డులు

ఇక నుంచి ప్రతి సంవత్సరం ఛాంబర్ నుంచి అవార్డులు ఇవ్వాలని ఫిల్మ్? ఛాంబర్?గురువారం నిర్ణయించారు. ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు వేడుకల్లోనే అవార్డులు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చే అవార్డులతో పాటు ఫిల్మ్ ఛాంబర్ నుంచి అవార్డులు ఉంటాయని తెలిపారు. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు తన ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలనే కట్టుబాటు పెట్టుకున్నారు. తెలుగు సినిమా పుట్టిన రోజు జెండా రూపకల్పన బాధ్యతను పరిచూరి గోపాలకృష్ణకు ఫిల్మ్? ఛాంబర్? అప్పగించింది. అయితే ఉగాది రోజున ప్రభుత్వం గద్దర్ అవార్డులు ఇస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ, సర్కారు అవార్డులకు ముందు తమకు తాము అవార్డుల వేడుక నిర్వహించుకుంటామని ప్రకటించడంతో ప్రభుత్వానికి సవాల్? చేసినట్లుగా మారింది.

## ఎందుకింత హడావుడి

నిజానికి, ఫిల్మ్ చాంబర్ ఇప్పటి వరకూ ఎలాంటి అవార్డులు ఇవ్వలేదు. సినీ ఇండస్ట్రీకి సంబంధించిన ఏ వేడుకా చేయలేదు. ఇటు వివాదాలు సాగుతున్నా కొంత మేరకు అంటీముట్టనట్టుగానే ఉన్నాయి. అయితే, ఇప్పుడు ఉన్నఫళంగా ఫిల్మ్? అవార్డులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రతీ ఏటా ఈ అవార్డులను ఇస్తామని ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వాలు సినీ ఇండస్ట్రీకి నంది అవార్డులు ఇచ్చేవి. వీటిని సినీ పరిశ్రమ నుంచే అప్లికేషన్లు స్వీకరించి.. ఆ వర్గం నుంచే ఎంపిక ప్రక్రియను కూడా చేపట్టింది. కానీ, తెలంగాణ ఉద్యమం మొదలైనప్పటి నుంచి నంది అవార్డులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వంకూడా వాటిని పట్టించుకోలేదు. ఇక, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి అవార్డులు ఇవ్వలేదు. సినీ పరిశ్రమకు చెందిన ఎలాంటి ప్రత్యేక వేడుకలు కూడా చేయలేదు. ఆ తర్వాత కేసీఆర్? ప్రభుత్వంలో సింహ అవార్డులు ఇస్తామని ప్రతిపాదించినప్పటికీ.. ఆచరణలో పెట్టలేదు.

## టాలీవుడ్?పై అందుకే నిర్లక్ష్యం

గతంలో పలుమార్లు బీఆర్?ఎస్? ప్రభుత్వంగానీ, తాజాగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? ప్రభుత్వం సినీ ఇండస్ట్రీని పెద్దగా పట్టించుకున్నట్లుగా పరిస్థితి లేదు. అంతేకాకుండా టాలీవుడ్?లో ఒక వర్గం పెత్తనం చెలాయిస్తుందనే కారణంగా సినిమా ఇండస్ట్రీని ప్రోత్సహించేందుకు ఎవరూ ముందడుగు వేయలేదు. ఏదో ఒకటీ, రెండుసార్లు సినీ తారలకు ప్రభుత్వం తరపున బ్రాండ్ అంబాసిడర్లుగా అవకాశం ఇచ్చినా.. అదీ ఉండీ లేనట్టే అన్నట్టుగా మారిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ దూరం మరింత పెరిగింది. సినిమాటోగ్రఫీ మంత్రిగా కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి ఉన్నప్పటికీ.. ఆయన సినీ ఇండస్ట్రీతో అంటీముట్టనట్టుగానే ఉంటూ వస్తున్నారు. ఫలితంగా చిత్ర పరిశ్రమపై ప్రభుత్వానికి నిర్లక్ష్యం ఏర్పడింది. ఇదే సమయంలో ఒకరిద్దరితో జరిగిన వివాదాల నేపథ్యంలో ఈ దూరం మరింత పెరిగింది. అదే సమయంలో డ్రగ్స్?పై సినిమా వర్గం సహకరించాలని సీఎం



సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025



రేవంత్?రెడ్డి పదేపదే కోరినా.. ఎవరూ ముందుకు రాలేదు. ఇలా పలు కారణాలతో సినిమావాళ్లతో సర్కారు సఖ్యత కొనసాగలేదు. అంతేకాకుండా గద్దర్ పేరుతో సినీ అవార్డులు ఇస్తామని సీఎం్రపకటించారు. గద్దర్? జయంతి రోజున ఇస్తామని ప్రకటించారు. కానీ, ఈ అవార్డులపై టాలీవుడ్? స్పందించ లేదు. గద్దర్ పేరుతో ఏదో ఓ అవార్డు అంటే సరే కానీ.. పూర్తిగా నంది పేరు తీసేసి గద్దర్ పేరుతో ఇస్తామనేసరికి టాలీవుడ్ ఆసక్తి చూపించలేదు. ఇటీవల కూడా గద్దర జయంతి సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఉగాది రోజున గద్దర్ అవార్డులను ప్రదానం చేస్తామన్నారు. దీనికి కూడా టాలీవుడ్?నుంచి రిప్లై రాలేదు. దీంతో సర్కారు నిర్ణయాలను చిత్ర పరిశ్రమ వ్యతిరేకించినట్లుగా పరిస్థితి మారిపోయింది. ఈ నేపథ్యంలోనే గద్దర్ అవార్డులు తమ ప్రాధాన్యం కాదన్నట్లుగా ఫిల్మ్ చాంబర్ కొత్త అవార్డులను ప్రకటించుకుంది. దీంతో ఈ అవార్డుల లొల్లి మళ్లీ ముందుకు వచ్చినట్లైంది.

## తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకున్న ఫిల్మ్ చాంబర్

తెలుగు సినిమా పుట్టిన రోజుగా చేయాలని నిర్ణయించింది తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్. ఇకపై ప్రతి యేడాది ఈ రోజును తెలుగు సినిమా పుట్టిన రోజుగా నిర్వహించాలని నిర్ణయించారు. ప్రభుత్వం అందించే అవార్డులతో పాటు, ఛాంబర్ తరపు నుంచి వివిధ కేటగిరీల్లో అవార్డులు కూడా అందించాలనే నిర్ణయం జరిగింది. తెలుగు సినిమా పుట్టినరోజున ప్రతి సినిమా నటుడు ఇంటిపై, థియేటర్ల వద్ద ప్రత్యేకంగా జెండా ఆవిష్కరించాలని నిర్ణయం జరిగింది. ఈ జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించింది ఫిల్మ్ ఛాంబర్. తొలి తెలుగు టాకీ సినిమాకు సంబంధించి వివరాలను ఎంతో రీసెర్చ్ చేసి భక్త ప్రహ్లద గురించి తెలిపిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ కృషిని గుర్తు చేసుకుంటూ.. తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషన్ ఆధ్వర్యంలో ఇదే వేదికపై ఆయన రచించిన 'మన సినిమా ఫస్ట్ రీల్' అనే పుస్తకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఇక తెలుగు సినిమా పుట్టిన రోజు సందర్భంగా సీనియర్ రైటర్ పరుచూరు గోపాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ..

"తెలుగు ఫిల్మ్ ఛాంబర్ తరపున తెలుగు సినిమా దినోత్సవం మొదటిసారి చేయడం జరుగుతుంది. అంతకు ముందు కొన్ని సంస్థలు చేశాయి. ఈయేడాది నుంచి ఛాంబర్ తరపు నుంచి చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా అనేది మా అందరికీ తల్లి లాంటిది. తెలుగు సినిమా ఛాంబర్ మదర్ బాడీ ఇక నుంచి ప్రతి సంవత్సరం చేయాలని డిసైడ్ చేశాం. మొదటి యేడాది కాబట్టి ఈ సారి నార్మల్ గా చేస్తున్నాం. నెక్స్ట్ ఇయర్ నుంచి గ్రాండ్ గా నిర్వహించబోతున్నాం. పాత తరం కళాకారులకు మరిన్ని సన్మానాలు చేస్తాం. సినిమా హిస్టరీ గురించి చెబితే.. సినిమా అనేది ఫస్ట్, బర్త్ ఆఫ్ సినిమా ముఖ్యం. చాలామంది ఎన్నో చరిత్రలు క్రియేట్ చేశారు. కానీ బర్త్ ఆఫ్ సినిమా అనేది ముఖ్యం. రాబోయే తరాలు కూడా ఇది గుర్తుంచుకోవాలి. జనాలు వస్తుంటారు పోతుంటారు. కానీ పుట్టుక అనేది చాలా ఇంపార్టెంట్. ప్రతి ఒక్కరూ ఇది గుర్తుంచుకోవాలి. ఇక ఈ రోజును గురించి పాతికేళ్ల పాటు రీసెర్చ్ చేసి మొదటి తెలుగు టాకీ సినిమా డేట్ ను ఖచ్చితంగా గుర్తించి ప్రపంచానికి తెలియజేసిన సీనియర్ జర్నలిస్ట్ రెంటాల జయదేవ్ గారికి థ్యాంక్స్ చెబుతున్నాను " అన్నారు.

ఛాంబర్ సెక్రెటరీ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. "ఇవాళ సినిమా పుట్టిన రోజు. ఫస్ట్ టాకీ ఫిల్మ్ భక్త ప్రహ్లద. ఈచిత్రానికి హెచ్ఎమ్ రెడ్డి దర్శకుడు. ఈ చిత్రానికి ముందు వేరే వేరే డేట్ అనుకునేవాళ్లం. రెంటాల జయదేవ్ గారు పరిశీలించి ఈ రోజు అని చెప్పడంతో సెలబ్రేట్ చేసుకుంటున్నాం. భక్త ప్రహ్లద కంటే ముందే కాళిదాసు అనే సినిమా 1931లో వచ్చింది. కాళిదాసు చిత్రంలో నాలుగు రీళ్లు తెలుగులోనే పాటలు, డైలాగులు ఉండి.. తెలుగు దర్శకుడు హెచ్ఎమ్ రెడ్డి దర్శకుడు.. తెలుగువాడైన గంగాధర్ హీరోగా నటించారు. తర్వాత మూడు రీళ్లు తమిళ్ లో ఉండటం కనిపిస్తుంది. ఈ కారణంగా కాళిదాసును తమిళ్ వాళ్లు వాళ్ల సినిమాగా చెప్పుకుంటున్నారు. కానీ వాస్తవంగా కాళిదాసు మన తెలుగు సినిమా. ఫస్ట్ హిందీ టాకీ మూవీ ఆలం ఆరా లో మన ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. తెలుగు ఫస్ట్ టాకీ భక్త ప్రహ్లద, తెలుగు, తమిళ్ ఫస్ట్ టాకీ కాళిదాసు.. ఈ మూడు చిత్రాల్లోనూ ఎల్వీ ప్రసాద్ గారు నటించారు. ఆయన ఆ రోజుల్లో మూకీ నుంచి టాకీ వరకూ యాక్ట్ చేసి.. చాలా కష్టపడి.. ఏడు రోజులు భోజనం లేకుండా బ్రతికి ఈ రోజు ఇంత స్థాయికి వచ్చిన గొప్ప వ్యక్తి ఎల్వీ ప్రసాద్. ఆయనే ఎన్టీ రామారావుగారిని పరిచయం చేశారు. ఇవాళ ప్యాన్ ఇండియా అంటున్నాం. కానీ ఆ రోజుల్లో పాతాళ భైరవి ఎన్టీఆర్ నటించిన 6వ సినిమా. ఇది ఆ రోజుల్లోనే తెలుగు, తమిళ, హిందీ భాషల్లోనూ సూపర్ హిట్ అయ్యి ప్యాన్ ఇండియా సినిమా అనిపించుకుంది. మొదటి తరాల్లో సన్నగా ఉన్నవారికే అవకాశాలు అనుకున్నారు. కానీ తర్వాత ఎన్టీఆర్ లాంటి భారీ మనుషులు, నాగేశ్వరరావు లాంటి వ్యక్తులు వచ్చినప్పుడూ కొన్ని విమర్శలు వచ్చినా.. తర్వాత ఆ ఇద్దరూ తెలుగు సినిమాకు రెండు కళ్లుగా మారడం అనే చరిత్ర చూశాం. ఇక రాజకీయాల్లో ఎన్టీఆర్ సృష్టించిన చరిత్ర గొప్పదే. ఎలా చూసినా ప్రపంచ వ్యాప్తంగా తెలుగు సినిమా గొప్పదనం వ్యాపించి ఉన్న విషయాన్ని మనం గర్వంగా చెప్పుకుందాం.. " అన్నారు.

సీనియర్ నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఇవాళ సంతోషకరమైన దినం. ఎప్పటి నుంచో చేసుకోవాల్సిన పండగ. ఇప్పటికైనా నిర్వహిస్తున్నందుకు సంతోషం. మనమంతా ఇండస్ట్రీ మీద బ్రతుకుతున్నవాళ్లం. ఒకప్పుడు నాగేశ్వరరావుగారు ఒక మాట అన్నారు. మేం వచ్చినప్పుడు చాలా పెద్ద పోటీ ఉండేది. మాకు సంస్కృతం మాట్లాడటం రాదు.. అప్పుడు వాళ్లు పాటలు కూడా పాడుకున్నారు. మాకు అవేవీ రాకున్నా.. ఎంతో హార్డ్ వర్క్ చేసి తర్వాత తరాలకు ఓ రోడ్ వేశాం. దానిపై మీరంతా హ్యాపీగా వెళుతున్నారు అన్నారు. అది నిజం. అలాంటి మహనీయులు చేసిన కృషే ఇది. మనం గర్వంగా చెప్పుకోదగ్గ వ్యక్తుల్లో ఎల్వీ ప్రసాద్ గారు ఆద్యుడు అని చెప్పాలి. ఆయనతో పాటు ఎందరున్నా.. ఎల్వీ ప్రసాద్ గారు హిందీ, బెంగాలీ చిత్రాల్లోనూ నటించి దర్శకుడుగానూ రాణించి సినిమా స్థాయిని పెంచారు. ఇవాళ రాజకీయ నాయకులకంటే సినిమా వాళ్లకే ప్రజల్లో ఆదరణ ఎక్కువ. రాజకీయ నాయకుడు పదవికాలం పూర్తయ్యాక ప్రజల్లో ఆదరణ ఉండదు. క్రీడాకారులకు కూడా ఆదరణ అంతంత మాత్రమే. సినీ నటులు మాత్రం ఎప్పుడు ప్రేక్షకుల హృదయాల్లో ఉంటారు. ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉంది. మద్రాసులో ఉన్నప్పుడు మేం సినిమా కులమని గర్వంగా చెప్పుకునేవాళ్లం. అలాంటి సినిమాకు సంబంధించి ప్రతి సంవత్సరం పండగ చేసుకోవాలి. ఇప్పటికైనా చేస్తున్నందుకు అందరినీ అభినందిస్తున్నాను. సినిమా పరిశ్రమలో అన్ని విభాగాల వాళ్లు సమన్వయం చేసుకుని నిర్వహిస్తే ఇంకా బావుంటుంది. తెలుగు సినిమాకు సంబంధించి భక్త ప్రహ్లద ఫైనల్. ఫిబ్రవరి 6 అనే డేట్ బావుంది. మనమంతా సినిమా ప్రపంచంలో ఉన్నాం అని చెప్పుకోవడానికి గర్వపడాలి. ఎంతోమంది నిర్మాతల కృషి వల్లే మనమంతా ఈ స్థాయిలో ఉన్నాం. వచ్చే యేడాది ఈ పండగను గ్రాండ్ గా నిర్వహించుకుందాం.. " అన్నారు.

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఒక మనిషి పుట్టిన రోజునే గ్రాండ్ గా సెలబ్రేట్ చేసుకుంటారు. సిల్వర్ జూబ్లీ అని గోల్డెన్ జూబ్లీ అని. అలాంటిది ఒక పెద్ద పరిశ్రమ.. సినిమా పుట్టిన రోజు. మొట్టమొదటిసారిగా ఒక తెలుగు సినిమా థియేటర్ లో విడుదలైన రోజు. భక్త ప్రహ్లద రిలీజ్ అయిన రోజు అంటే ఫిబ్రవరి 6న తెలుగు సినిమా పుట్టిన రోజుగా జరుపుకోవాలని నిర్ణయించడం గొప్ప విషయం. నాటి నుంచి నేటి వరకూ ఎందరో గొప్ప నటులు వచ్చారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీ రెండు కళ్లు అని చెప్పుకుంటాం. వీరిలాంటి ఎందరో మహా నటులు, దర్శకులు, రచయితలు, నిర్మాతలు, గాయకులు.. మొత్తం 24 క్రాఫ్ట్ లో లెజెండ్స్ తో నిండిపోయింది. తెలుగు సినిమా ఇవాళ దశదిశలా వ్యాపించింది. తెలుగు సినిమా ఇప్పుడు ప్రపంచ సినిమా అయింది. అందుకు కారణం గొప్ప టెక్నీషియన్స్, దర్శకుల వల్లే అయింది. ఒకప్పుడు మనల్ని మదరాసీలు అనే వాళ్లు. అలాంటిది మన సినిమా వైపు యావత్ ప్రపంచ చూస్తోంది. ఈ ఖ్యాతిని పెంచడానికి ఎన్టీఆర్ కాలంనాటి నుంచి ప్రయోగాలు జరుగు తూనే ఉన్నాయి. తెలుగు సినిమా ఈ వందేళ్లో రంజింప చేయడమే కాదు.. ఆలోచింప చేయడంతో పాటు చైతన్యం తీసుకు వచ్చే ప్రయత్నమూ చేసింది. సమాజం మార్పు సినిమా వల్ల తెలుస్తుంది. ఇలాంటి ఎన్నో గొప్ప అంశాలతో ముడిపడి ఉన్న తెలుగు సినిమా పుట్టిన రోజును అన్ని సంఘాలూ కలిసి గ్రాండ్ గా నిర్వహించుకోవాలని.. ఈ పుట్టిన రోజు సందర్భంగా మా మా అసోసియేషన్ నుంచి అందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.." అన్నారు.

దర్శకుల సంఘం అధ్యక్షుడు వీర శంకర్ మాట్లాడుతూ.. "మన తెలుగు టాకీ సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. థియేటర్స్ లోని గేట్ కీపర్స్ నుంచి మేకర్స్ వరకూ అందరికీ ఇది పెద్ద పండగ. ఈ యేడాది ఛాంబర్ ఈ పండగను నిర్వహించాలని నిర్ణయించడం గొప్ప విషయం. మన దేశం నుంచి ఆగస్ట్ 15 ను ఎంత గొప్పగా జరుపుకుంటామో.. అలా తెలుగు సినిమా పుట్టిన రోజును కూడా జరుపుకోవాలని కోరుకుంటున్నాను. అలాగే వచ్చే యేడాది గ్రాండ్ గా నిర్వహించాలని నిర్ణయించిన సందర్భంగా మా దర్శకుల సంఘంకి ఎలాంటి బాధ్యత ఇచ్చినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ రోజును వెలికి తీసే పరిశోధన చేసిన రెంటాల జయదేవ్ గారికి కృతజ్ఞతలు. కాళిదాసును తెలుగు సినిమా అని చెప్పుకోవడంలో కొంత వెనకబడ్డాం అనే చెప్పాలి. మొదటిసారిగా తెలుగు డైలాగులు స్క్రీన్ పైన వినిపించిన చిత్రం కాళిదాస్ కాబట్టి ఆ చిత్రాన్ని కూడా మనం ఓన్ చేసుకోవాలి. తెలుగు సినిమాకు పితామహుడైన హెచ్ఎమ్ రెడ్డి ఆ రోజున చేసిన ప్రయత్నమే ఈ పండగకు ఆద్యం. సినిమా చాలా శక్తివంతమైనది. ఒకప్పుడు రైతుబిడ్డ అనే చిత్రాన్ని చల్లపల్లి రాజా వారు నిర్మించారు. ఆ సినిమా చూసిన జనం రాజా వారిపైనే తిరుగుబాటు చేశారు. సినిమాకు అంత శక్తి ఉంది. క్రైమ్ సినిమాకు ముందు తర్వాత ఉంది. సినిమాల వల్ల క్రైమ్ పెరగడం లేదు. మనుషుల్లో ఉన్న నేర ప్రవృతినే సినిమాల ద్వారా చూపిస్తున్నాం. సినిమాలు సమాజాన్ని చెడగొట్టవు. సినిమా వాళ్ల గురించి తక్కువగా మాట్లాడే వారిపై ఫిల్మ్ ఛాంబర్ , నిర్మాతల మండలి కఠినంగా వ్యవహారించాలని కోరుకుంటున్నా" అన్నారు.

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ కార్యదర్శి అనుపమ్ రెడ్డి మాట్లాడుతూ.. "అందరికీ తెలుగు సినిమా పుట్టిన రోజు శుభాకాంక్షలు. ఇది సాధారణంగా నిర్వహించాం. ఇవాళ బీజం వేశాం. రాబోయే రోజుల్లో మహా వృక్షంగా మారి అందరికీ తెలుగు సినిమా గొప్పదనం తెలిసేలా నిర్వహిస్తాం. ఈ సందర్భంగా రెంటాల జయదేవ్ గారికి ధన్యవాదాలు" అన్నారు.

సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్, రచయిత రెంటాల జయదేవ మాట్లాడుతూ.. "ఈ ప్రయాణంలో నాకు తోడ్పాటు అందించిన సినిమా పరిశ్రమకు ఎంతో రుణపడి ఉన్నాను. చెన్నైలో పనిచేస్తున్నప్పుడు రీసెర్చ్ మొదలుపెట్టాను. ఆ కృషి వల్లే ఈ పుస్తకం వచ్చింది. ఒక తమిళ మిత్రుడు మన తొలి టాకీ సినిమాకు డేట్ లేదు అని నన్ను కిండల్ చేసినప్పుడు మొదలైంది ఈ ఆలోచన. అంతకు ముందు ఉన్న తేదీలు నిజం కాదని తెలుసుకున్నాను. 1932 ఫిబ్రవరి 6న భక్త ప్రహ్లద విడుదలైంది అని 2011లో నిరూపించగలిగాను. ఇప్పటికీ మన చరిత్రలు లోపాలు అలాగే ఉండిపోయాయి. మనం భక్త ప్రహ్లద గురించి మాట్లాడుతున్నాం కానీ.. దీనికంటే మూడున్నర నెలల ముందు విడుదలైన కాళిదాసు గురించి మాట్లాడుకోం. ఈ చిత్రాన్ని తమిళ్ వాళ్లు మా సినిమా అని ఓన్ చేసుకున్నారు. కానీ కాళిదాసును డైరెక్ట్ చేసిన హెచ్ఎమ్ రెడ్డిగారు, హీరో విఆర్ గంగాధర్, నటించిన ఎల్వీ ప్రసాద్ తెలుగువాళ్లు. ఇది తెలుగు సినిమా అనేందుకు అనేక సాక్ష్యాధారాలున్నాయి. కాళిదాసు తెలుగు సినిమా అనే రైట్ ను మనం క్లెయిమ్ చేసుకోవాలి. సినిమా పెద్దలను ఒకటి కోరుతున్నాను. తెలుగు సినిమా నిర్మాణం అనే పేరుతో ఒక నిధిని ఏర్పాటు చేసి ఇలాంటి పుస్తకాలను తీసుకువచ్చే ప్రయత్నం చేయాలని మనవి చేసుకుంటున్నాను.. " అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, ముత్యాల రాందాస్, నిర్మాత ఆచంట గోపీనాథ్, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, పద్మజ, సీనియర్ ప్రొడ్యూసర్ వేమూరు సత్యనారాయణ, నిర్మాత సాంబశివరావు, ఫైటర్స్ యూనియన్ సెక్రటరీ అలెక్స్, శ్రీనివాస్, బి. బాపిరాజు, కే అమ్మిరాజు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www.suryaa.com

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025

మాస్ కా దాస్ విశ్వక్సేన్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' ఎక్సయిటింగ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఆకాంక్ష శర్మ హీరోయిన్ గా నటిస్తోంది. పాటలు చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. లైలా ఫిబ్రవరి 14న బిగ్ స్క్రీన్స్ లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో విశ్వక్సేన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**లేడీ గెటప్ చేయాలనే కోరిక మీకు ముందునుంచి ఉండదని విన్నాం?**

ఆర్టిస్ట్‌గా కొన్ని పాత్రలు చేయాలని ప్రతి నటుడికి ఉంటుంది. భామనే సత్యభామనే, మేడం, చిత్రం భళారే విచిత్రం, రెమో సినిమాలు చూసినప్పుడు ఆర్టిస్టుగా ఇలాంటి గెటప్ చేయాలని ఉండేది. అలాగే ఆడియన్స్ ఇప్పుడు కొత్త కథలని, థీమ్స్‌ని కోరుకుంటున్నారు. ఇలాంటి సినిమాలురాక దాదాపుగా రెండు దశాబ్దాలు అవుతుంది. ఈ జనరేషన్ లో ఒక హీరో అమ్మాయి పాత్ర వేయడం గత 20 ఏళ్లుగా మనం చూడలేదు. ఆ లోటుని భర్తీ చేయాలని ఒక మంచి కథ రావడంతో ఈ సినిమా చేయడం జరిగింది.

**సోను మోడల్ లైలా ఈ రెండు క్యారెక్టర్స్‌లో మీకు ఇష్టమైనది ?**

డెఫినెట్ గా లైలా. కానీ సోను క్యారెక్టర్ కూడా మీరు ఫాన్స్ అయిపోతారు. ట్రైలర్లు పబ్లిసిటీలో లైలా డామినేట్ చేస్తుంది. స్క్రీన్ మీద చూస్తున్నప్పుడు మాత్రం సోను క్యారెక్టర్ ని కూడా చాలా ఇష్టపడతారు. ఫస్ట్ హాఫ్ లో సోను మోడల్ లైఫ్ స్టైల్ ని తన క్యారెక్టర్ ని చాలా ఎంజాయ్ చేస్తారు.

**అసలు సోను లైలాగా మారడానికి కారణమేమిటి ?**

ఒకటి కాదు మొత్తం మూడు ప్రాబ్లమ్స్ వస్తాయి. ఆ మూడు ప్రాబ్లమ్స్ నుంచి బయటపడడానికి లైలాగా మారుతాడు. అది ఏంటనేది మీరు బిగ్ స్క్రీన్ మీద చూడాలి.

**లేడీ గెటప్ లోకి మారడానికి మీకు ఎంత సమయం పట్టింది?**

దాదాపు రెండున్నర గంటలు పట్టేది. మేకప్ ఆర్టిస్ట్ నిక్కీ ఎక్కడ కూడా కాంప్రమైజ్ కాలేదు. లేడీ గెటప్ విషయంలో ఎక్కడ కూడా కాంప్రమైజ్ అయ్యేలా ఉండదు. చాలా నేచురల్‌గా వచ్చింది.

**ట్రైలర్‌లో ఎక్కువ అడల్ట్ కంటెంట్ కనిపిస్తుంది ?**

అడల్ట్ కాదండి. ఇది యూత్ ఫుల్ కంటెంట్. అవుట్ అండ్ అవుట్ ఎంటర్ టైనర్.



సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025




సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
# సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025 



ఒకప్పుడు టాలీవుడ్‌ని ఏలిన భామ చందమామ. సీనియర్ హీరోల నుంచి దాదాపు మెగా కాంపౌండ్‌లో ఉన్న హీరోలందరితోనూ జతకట్టింది. మరి అలాంటి కాజల్ అగర్వాల్‌కి ప్రస్తుతం టైమ్ బాలేదా.. అంటే బాలేదనే చెప్పాలి. అమ్మడికి బ్యాడ్ లక్ ఆచార్య నుంచి మొదలైంది. ఆసినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి జోడీగా కొరటాల శివ ఎంపిక చేసాడు. కాజల్ పోర్షన్ షూటింగ్ కూడా చేసారు. కట్ చేస్తే సినిమాలో ఎక్కడా కాజల్ కనిపించలేదు. సినిమా రిలీజ్ అయ్యే వరకూ కాజల్ లేదు అన్న సంగతి ఎవరికీ తెలియదు. ఆచార్య సినిమాకి హీరోయిన్ అవసరం లేదని కొరటాల షూటింగ్ పూర్తయిన తర్వాత భావించడంతో ఎడిటింగ్ లో తీసేసారు. అలాగని కాజల్ కి ఎలాంటి నష్టం చేయలేదు. తనకు చెల్లించాల్సిన పారితోషికం మొత్తం చెల్లించారు. ఆ తర్వాత నాగార్జున హీరోగా నటించిన ఘోస్ట్ లోనూ హీరోయిన్ గా ఎంపికైంది. కానీ చివరి నిమిషంలో ఆసినిమా నుంచి తప్పించారు. అటుపై నటసింహ బాలకృష్ణ హీరోగా నటించిన భగవంత్ కేసరి%-%లో నటించింది. ఇందులో పేరుకే చందమామ తెరపై కనిపిస్తుంది. కథ అంతా నడిపించింది బాలయ్య, శ్రీలీల మాత్రమే. అలా సినిమాలో ఉన్నా? కాజల్‌తో ఎలాంటి ఉపయోగం లేదనిపించాడు అనీల్ రావిపూడి. ఇక మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్ గా భావించిన %-%ఇండియన్ -2 విషయం లోనూ ఆచార్య తరహా సన్నివేశమే కనిపించింది. కమల్ హీసన్ కి జోడీగా శంకర్ ఎంపిక చేసారు. షూటింగ్ కూడా చేసారు. కానీ లెంగ్త్ ఎక్కువ అవ్వడం సహా కాజల్ పాత్ర అవసరం లేదని భావించిన శంకర్ చివరి నిమిషంలో తీసేసారు. ఇండియన్ -3 లో ఉంటుందని అప్పట్లోనే వెల్లడించారు. ఇంక ఇండియన్ 3 ఉంటుందా? ఊదుతుందా? అన్నది ఆ పెరుమాళ్లకే తెలియాలి. ప్రస్తుతం కాజల్ కన్నప్పలో పార్వతి పాత్ర పోషిస్తుంది. ఇప్పటికే ఆమె లుక్ కూడా రిలీజ్ చేసారు. మరి ఈసినిమాతోనైనా కాజల్ కి న్యాయం జరుగుతుందేమో చూడాలి.



తెలంగాణలో ఆవేశం అనే తుపాకీతో అక్షరాలనే తూటాలను పేల్చి, ప్రజలను చైతన్య పరిచిన కవుల్లో దాశరథి కృష్ణమాచార్య ఒకరు. ఆయన రాసిన ఎన్నో పద్యాలు, కవితలు ప్రజలను ఉద్యమాల వైపు నడిపించాయి. దాసరథి అంటేనే ఉద్యమానికి ప్రతిరూపం.దేనికీ లొంగని ఆయుధం. తెలంగాణ మహాకవి దాశరథి రచనలు ప్రజలను చైతన్యవంతులను చేశాయి. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం తెచ్చినవారిలో దాశరథి కృష్ణమాచార్యులు ప్రథమ వరుసలో ఉంటారు. దాశరథి ఇంటి పేరుతో జనబాహుళ్యంలో ప్రసిద్ధి చెందారు. తెలంగాణను ఆత్మలో ప్రతిష్ఠించుకున్న అరుదైన కవి. ఆయన కవిత్వంలో తెలంగాణ అస్తిత్వం పురివిప్పి నర్తించింది. జైలు గోడల మీద బొగ్గుముక్కతో ఆయన రాసిన 'నా తెలంగాణ కోటి రత్నాల వీణ' అజరామరమై నేటికీ స్ఫూర్తినందిస్తున్నది. ఆయన పేరు వినగానే "నా తెలంగాణ కోటి రతనాల వీణ" అనే కవితా నినాదం, "ఆ చల్లని సముద్ర గర్భం దాచిన బడబానలమెంతో..." అనే పాట గుర్తొస్తాయి. ఆరోజుల్లో ఉద్యమాలకు ఇవి ఊపునిచ్చాయి. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నవా బులపై అక్షర తూటాలను ఎక్కుపెట్టి పోరాటం చేసిన మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు "దాశరథి"గా ప్రసిద్ధి చెందారు. నిజాం పాలనలో అనేక రకాల అణచివేతలకు గురైన తెలంగాణను చూసి చలించిపో యారు. పీడిత ప్రజల గొంతుగా మారి నిరంకుశ నిజాంపై గర్జించారు. జైలు శిక్షా కాలంలో అక్కడ తనకిచ్చిన బొగ్గుతోనే జైలు గోడలపై తన ప్రఖ్యాత రచన "అగ్నిధార" ను


జిల్లాలోని కొత్తూరు మండలంలో ఉంది. దాశరథి బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూ మీడియంలో చదివి మెట్రిక్యులేషన్ పూర్తి చేశారు. తరువాత భోపాల్ యూనివర్సిటీలో ఇంటర్మీడియెట్ పూర్తి చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఇంగ్లీషు లిటరేచర్‌లో బి.ఏ., చదివారు. ఆంగ్ల భాషతో పాటు సంస్కృ తం, ఉర్దూ భాషల్లో మంచి పాండిత్యం సంపాదించారు. తర్వాత కమ్యూనిస్టు పార్టీలో చేరారు. కానీ రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఆ పార్టీ వైఖరి నచ్చక బయటకు వచ్చేశారు. అప్పటినుంచి హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాల్గొని తెలంగాణ ప్రజల గుండెల్లో తిరుగులేని స్థానాన్ని సంపాదించారు. ఆయన ప్రతి రచనలోనూ వైవిధ్యం

వేడి తగ్గలేదు. తన కలానికి ఇంకా పదును పెట్టి ప్రజల్ని చైతన్య పరచారు. ఊళ్ళలోని దొరల దాష్టికాన్ని తన పద్య కవిత్వంతో చాటిచెప్పారు. తాను జన్మించిన గూడూరు ప్రజలపై దాసరథి రాసిన పద్యాలు తెలుగు జాతిని జాగృతం చేశాయి. దాశరథి రచనల ప్రభావం వల్ల ప్రజలు నిజాం నవాబుకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. 1944లో మద్రిపేట మండలం బయ్యారంలో ఆంధ్ర మహాసభలు జరిపారు. ఈ సభలో దాసరథి పాల్గొని ప్రజలను
ఉత్తేజపరచారు. దాంతో దొరలు దాశరథిపై పోలీసుల చేత దాడి చేయించారు. పోలీసులు ఆయనను నెల్లికుదురు ఠాణాలో బంధించి చిత్రహింసలు పెట్టారు. ఒక వంట మనిషి సాయంతో దాశరథి అక్కడి నుండి తప్పించుకున్నారు. ఆ

# దాశరథి కృష్ణమాచార్య శత జయంతి సంవత్సర ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక కథనం

రచించాడు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం (1946-51) నుండి, మలి దశ తెలంగాణ పోరాటం వరకు అన్ని తరాల ప్రజలు సగర్వంగా ప్రకటించుకునే 'నా తెలంగాణ కోటి రతనాల వీణ' అని ఆయన నినదించింది కూడా ఈ జైలు గోడల మధ్యనే. అలా ఆయన్ని ఖైదుచేసిన నిజామాబాద్ (ఇందూరు) ఖిల్లా జైలు నేటికీ ప్రఖ్యాతి గాంచింది. "మా తెలంగాణ ప్రజల నరాలను తెంపి అగ్నిలో ముంచిన ఓ నిజాం పిశాచమా, నిన్ను పోలిన రాజు కానరాదు మాకెన్నడేని" అని నిజాం పై అగ్ని వర్షం కురిపించారు దాశరథి. "నిజాం రాజు తరతరాల బూజు" అని దునుమా డుతూ, "చలో దగాకోరు, బటాచోరు నిజాం, దిగిపొమ్మని నగారాలు కొడుతున్నాయ్, దిగిపోవోయ్" అని నిజాం రాజుపై గర్జించాడు దాశరథి.
తెలంగాణ సాహితీ సౌరభంగా విరాజిల్లిన దాశరథి కృష్ణమాచార్య వెంకటమ్మ, వేంకటాచార్యులు దంపతులకు 22 జులై 1925లో వరంగల్ జిల్లా చిన్న గూడూరులో జన్మించారు. ప్రస్తుతం గూడూరు గ్రామం మహబూబాబాద్

ఉంటుంది. ఆయన రాసిన ప్రతి పాట మాధుర్యమే. అటు కవితా నిప్పుర వ్వలతో ఉద్యమాన్ని రాజేశారు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవి స్తున్న తెలంగాణను చూసి చలించి పోయి పీడిత ప్రజల గొంతుగా మారి నినదించారు. రైతుదే తెలంగాణము రైతుదే.ముసలి నక్కకు రాచరికంబు దక్కునే' అని గర్జించారు. 'దగాకోరు బటాచోరు రజాకారు పోషకు డవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపో వోయ్, తెగిపోవోయ్' అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసిన దాశరథి సం స్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. వీరు ప్రారంభంలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా ఉన్నారు. ఆతర్వాత రెండో ప్రపంచ యుద్ధ సమ యంలో ఆ పార్టీ వైఖరి నచ్చక బయటకు వచ్చారు. ఆ తర్వాత హైదరాబాద్ సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్య మంలో పాలుపంచుకున్నారు.తరువాత ఉపాధ్యాయుడిగా, పం చాయితీ ఇనిస్పెక్టరుగా, ఆకాశ వాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసారు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు ఇలా సాహి త్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసారు.



దాశరథి కృష్ణమాచార్యులు పుట్టింది సంప్రదాయ కుటుంబమే అయినప్పటికీ ఆ కట్టుబాట్లను, ఆచారాలను తెంచుకుని ప్రగతిశీల భావాల వైపు అడుగులు వేశారు. ఆయన మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించారు. దాశరథి ప్రసంగాలపై ఊరి దొరలకు ఆగ్రహం కలిగింది. ఎప్పటికైనా ఈ కవితో ఇబ్బంది కలగకమానదని భావించిన దొరలు ఆ కుటుంబంపై కక్ష పెంచుకుని వారికి ఎటువంటి సాయం అందకుండా చేశారు. దాంతో ఆ కుటుంబం ఖమ్మం జిల్లాకు మకాం మార్చింది. ఊరు మారినా దాసరథి కలంలో వాడి,

తరువాత ఆయన రెండేళ్ళపాటు అజ్ఞా తంలో గడిపారు. అనంతరం నిజాం పాలనకు వ్యతిరేకంగా 1947లో వరంగల్లులో జరిగిన బహిరంగ సభతో దాసరథి జనంలోకి వచ్చారు. తన పదునైన మాటలు, పాటలతో ప్రజలను ఆకట్టుకు న్నారు. దాంతో పోలీసులు మళ్ళీ ఆయనను అరెస్టు చేసి నిజామాబాద్ జైలుకు తరలిం చారు. ఇటువంటి అరెస్టులు, బెదిరింపులకు దాశరథి భయపడలేదు. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించారు. నిజాం కాలంలో జరిగిన ఉద్యమానికి కవులు చాలా స్ఫూర్తినిచ్చారు. దాశరథి నైజాం రాజును వ్యతిరేకిస్తూ కవితలు రాశారు. ఆకారణంగా దాశరథితోపాటు మరో 150 మందిని నిజాం ప్రభుత్వం నిజామాబాదులోని ఇందూరు కోట జైలులో పెట్టించింది. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నారు. జైలులో ఉన్నప్పుడు పళ్ళు తోముకోవడానికి బొగ్గు ఇచ్చేవారు.
ఆ బొగ్గుతో దాశరథితోపాటు ఆళ్వారుస్వామి జైలు గోడల మీద నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు, కవితలు రాశారు. అలా పద్యాలు రాసి దెబ్బలు తిన్నారు. జైలు సిబ్బంది ఆయనను ఎన్ని ఇబ్బందులు పెట్టినా అక్షర తూటాలు సంధించడం మానుకోలేదు.
భారతదేశ స్వాతంత్ర్య పోరాటం భీకరంగా సాగుతున్న కాలంలోనే, తెలంగాణలో కూడా నిజాం వ్యతిరేక ఉద్యమం జరుగుతుంది.1947లో భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించింది. కాని తెలంగాణకు మాత్రం నిజాం నవాబుల పాలన నుంచి విముక్తి లభించలేదు. నిజాం పాలనలో ప్రజలు దుర్భర జీవితాలను గడిపేవారు. నిజాం నిరంకుశ పరిపాలనలో ప్రజలకు ఎలంటి స్వేచ్ఛ ఉండేది కాదు. ప్రజలు తమ మనసులోని కోర్కెలను తెలియజేయడానికిగాని, సభలు ఏర్పాటుచేసి తమ కష్టాలను, బాధలను చెప్పుకోవడానికి వీలుండేది కాదు. ప్రజలపై అధికపన్నులు విధించడం, వారి భూములను లాక్కోవడం, వారిని నానా రకాలుగా బాధించే వారు. రజాకార్లు ప్రజల పాలిట నరభక్షకుల్లా తయారయ్యారు. వీరు ఇండ్లపై పడి ప్రజల్ని ఊచకోతకోసేవారు. ఆడవారిని ఎత్తుకెళ్ళి మానభంగం చేసేవారు. ఈ విధంగా తెలంగాణ ప్రజలు నిజాం నవాబుల పరిపాలనలో స్వేచ్ఛా,స్వాతంత్ర్యాలు లేకుండా జీవచ్ఛవాల్లా బ్రతికేవారు. ఇలా వీరి మతోన్మాద, కిరాతక, నియంతృత్వ, నిరంకుశ పాలనను ఎదిరించి నిజాం నవాబుకు సింహస్వప్నమై నిలిచి తన కలంతో 'మా నిజాము రాజు, తరతరాల బూజు' అని కవితలు రాసి యుద్ధం చేసి జనాన్ని చైతన్య పరచిన వీరుడు దాశరథి. 17 సెప్టెంబర్ 1948లో తెలంగాణకు విముక్తి లభించిన పిదప దాశరథి కృష్ణమాచార్యులు జైలు నుండి విడుదలైనారు.



దాశరథి ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకరు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించారు. ఆయన రచించిన 'కవితాపుష్పం' ఆంధ్రసాహిత్య అకాడెమీ, 'తిమిరంతో సమరం' కేంద్రసాహిత్య అకాడెమీ పురస్కారాలను తెచ్చి పెట్టాయి. 1972లో అప్పటి భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జాతీయోద్యమ రథసారథిగా గుర్తించి కృష్ణమాచార్యులుకు తామ్రపత్రంతో సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నారు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నారు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించారు. తెలుగులో మొట్టమొదటి గజల్ ప్రక్రియకు ప్రాణం పోసిన వారు దాశరథి. ఎంతోమంది ఉర్దూ కవుల కవిత్వాన్ని అనువదించారు. తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. ఎటువంటి సాహిత్యమైన ఆయన కలానికి గులాము కావాల్సిందే. సినీ కవి కాకముందే గొప్ప కవిగా పేరు గడించారు. ఆయన కవితలో ఉర్దూ మిళితమైనప్పటికీ తెలుగు గుబాళిస్తుంది. కేవలం కవిగానే కాకుండా పరిశోధకుడిగా, రచయితగా, విద్యావేత్తగా సాహిత్య రంగంపై చెరగని ముద్ర వేసిన అనితర సాధ్యుడు దాశరథి. సినిమా పాట ఆయన సాహిత్యంలో ఓ కోణం మాత్రమే. దాశరథికి ప్రాచీన సాహిత్యంపై మంచి పట్టు ఉండేది. ఆయన రాసిన పాటల్లో అది ప్రస్ఫుటంగా కనిపించేది. దేవులపల్లి, శ్రీశ్రీ, సినారె కోవలోనే కవిగా ప్రసిద్ధి చెందిన తదుపరి సినీరంగంలో పాటల రచయితగా తన ప్రాభవాన్ని చూపారు. ఆయన పాటలు సాధారణ పదాల్లోనే అందమైన భావుకతను ఒలికిస్తాయి. అందుకే తెలుగు సినీ సాహిత్యంలో దాశరథి తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నారు. మెదక్ జిల్లాలో ఉన్న మంజీర నది గురించి ప్రస్తావించారు. ఒకప్పుడు ఈ నేలను మంజీరక దేశమని పిలిచేవారనే చరిత్ర చెబుతోంది. మంజీర నీరు చాలా స్వచ్ఛమైనవి. తీయనైనవి. హైదరాబాద్ నగర దాహార్తిని తీరుస్తున్న ఆకాశ గంగ మంజీరా. తెలంగాణ అంటే దాశరథికి కన్నతల్లితో సమానంగా భావిస్తుంటాడు. తెలంగాణ అంటే వల్లమాలిన ప్రేమ. తెలంగాణను తల్లిగా, కంజాతవల్లిగా, అందాల జాణగా, సౌందర్యసీమగా, కోటి రతనాల వీణగా అభివర్ణించారు దాశరథి. రుద్రవీణలో "నను గని పెంచినట్టి కరుణామయి నా తెలంగాణ" అనే పద్యములో ఆమెను వేనోళ్లతో కొనియాడారు దాశరథి. తన రుద్రవీణను తెలంగాణ తల్లికి అంకితం చేసారు. భారత దేశం ఒక్కటే, మువ్వన్నెల జెండా ఒక్కటే. మహా కవి రవీంద్రుడు ఒక్కడే. ప్రపంచానికి ఆచరణాత్మకంగా దారి చూపిన గాంధీ ఒక్కడే అని దేశమాతకు ప్రణమిల్లారు.

దాశరథి కృష్ణమాచార్య అనేక కవితా సంపుటులు రచించారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం వంటి గొప్ప కావ్యాలు రచించారు. తెలంగాణ ప్రజల కన్నీళ్లను 'అగ్నిధార'గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య. జైలు శిక్షా కాలంలో అక్కడ తనకిచ్చిన బొగ్గుతోనే జైలు గోడలపై తన ప్రఖ్యాత రచన "అగ్నిధార" ను రచించారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం (1946–51) నుండి, మలి దశ తెలంగాణ పోరాటం వరకు అన్ని తరాల ప్రజలు సగర్వంగా ప్రకటించుకునేలా ఈ జైలు గోడల మధ్యనే ఒక సాహితీ సేద్యం చేస్తూ పోరాడారు. దాసరథి కృష్ణమాచార్యులు రచనల్లో మొట్టమొదట ప్రచురితమైనది అగ్నిధార. ఈ కావ్యాన్ని 1949లో సాహితీ మేఖల సంస్థ తరపున దేవులపల్లి రామానుజరావు, పులిజా హనుమంతరావు ఈ ముద్రణ చేయించారు. దాశరథిని ఆది నుండి ప్రోత్సహించింది దేవులపల్లి రామానుజరావు. అగ్నిధార కావ్య ఖండికలో మానవ పరిణామం, భూమి పుట్టుక, ఖగోళ, సముద్ర, జీవ, భౌతిక శాస్త్రాలు, చరిత్ర, రాజకీయాలు, కుల, మతాల చుట్టూ తిరిగిన సామాజిక శాస్త్రాలన్నీ వివరించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అనేక శాస్త్రాలను కవితామయం చేసి అగ్నిధార కావ్యంలో అద్భుతంగా ప్రకటించారు. భక్త రామదాసు మాదిరిగానే 'రాశరథీ కరుణాపయోనిధి' మకుటంతో వీరు దాశరథీ శతకాన్ని రచించారు. రుబాయి అనే ప్రక్రియలో కూడా దాశరథీ కవితలు అల్లారు.

తెలంగాణ ప్రజల కన్నీళ్లను "అగ్నిధార"గా మలిచి నిజాం పాలనపై ఎక్కుపెట్టిన తన పద్యాలను పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం అద్భుత రచనలు దాశరథి చేశారు. సముద్రం మనకు పైకి ప్రశాంతంగా కనిపించినా, తన గర్భంలో ఎన్నో అగ్ని పర్వతాలున్నాయని హెచ్చరించారు. నల్లని, నిర్మల ఆకాశంలో మనకు కనిపించే సూర్యుడిలాంటి నక్షత్రాలు అనేకం ఉన్నాయని తెలియజేశారు. ఇలా సముద్ర శాస్త్ర, ఖగోళ శాస్త్ర విశేషాలను ఈ కవితలో ప్రారంభంలోనే ప్రస్తావించారు. రాజులతో నిండిన గత చరిత్ర నుండి, నేటి వర్తమాన ప్రపంచం వరకు సమస్యల పరిష్కారం పేరుతో సాగిన సాగుతున్న అకాల యుద్ధల వల్ల అనేక మంది ప్రజలు బలవుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు. అలాగే కులమతాల పేరుతో చాలా మంది అమాయకులు హత్యచేయబడుతున్నారని ఆవేదన చెందారు. ఈ సమస్యలన్నీ నేటికీ కొనసాగటం ఒక హేయమైన వాస్తవం. సమస్యలను, బాధలను ఏకరువు పెట్టడమే కాకుండా వాటి పరిష్కారం కూడా ఆయన చాలా కవితాత్మకంగా ఇదే కావ్యంలో పేర్కొన్నారు. మంచిపాలన లక్ష్యం అన్నార్తులు, అనాథులుండని నవయుగం వైపుకు సమాజాన్ని నడిపించడమేనని విస్పష్టంగా ప్రకటించారు. కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడకుండా పాలన సాగాలని, ఆ పాలనలో పిల్లల భవిష్యత్తుకు కూడా భరోసా ఉండాలని ఆయన కోరుకునేవారు.

మహేంద్రోదయం, అమృతాభిషేకం, ఆలోచనాలోచనాలు, ధ్వజమెత్తిన ప్రజ, కవితా పుష్పకం, నేత్ర పర్వం, పునర్నవం, గాలిబ్ గీతాలు, నవమి (నాటికలు), నవమంజరి, అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం ఇత్యాది కావ్యాలు, ఖబడ్దార్ చైనా, వ్యాసపీఠం, బాలలగేయాలు, జయదేవకృత గీతగోవింద కావ్యం (వ్యాఖ్యానం), మిన్నేటిపొంగులు (హీరాలాల్ మోరియా కవితలకు అనువాదం), ప్రణయసౌధం (అనువాదకావ్యం), యాత్రాస్మృతి (ఇది ఆత్మకథ), జ్వాలాలేఖిని ఇత్యాది కవితా సంపుటాలు దాశరథి రచించారు. దాశరథి అంగారాన్ని, శృంగారాన్ని రెండూ అంతే సామర్థ్యంతో కవితల్లో పలికించారు. ఆయన కవితలో వీర, శృంగార రసాలు ధారలై పారాయి. దాశరథి రసపోషణలో తనకు తానే సాటి. అంగారం, శృంగారం దాశరథి రచనలో కలిసి ఉంటాయని డి. రామలింగం పేర్కొన్నారు. దాశరథి కూడా అందుకు అంగీకరించి వీరానికి, శృంగారానికి కూడా ఆయన పెద్దపీట వేశారు. ఆయన స్నేహానికి ప్రాణమిచ్చేవారు. దాశరథి అనేక కవి సమ్మేళనాలలో డాక్టర్ సి. నారాయణరెడ్డిని ప్రోత్సహించేవారు. సినారెను ఆయన ఎంతో ప్రేమించేవారు. నారాయణరెడ్డి దాశరథిని అగ్రజుడుగా భావించేవారు. దాశరథి 1965లో తెలుగు గజల్‌ను రచించారు. వలపునై నీ హృదయసీమల పిలువవలెనని ఉన్నది' అనేది 'తెలుగులో తొలి గజల్ అని కొందరు చెబుతుంటారు. ఈ గజల్‌ను కేశిరాజు కృష్ణ ఆలపించారు.

దాశరథి సినీ సాహిత్యం

దాశరథి కృష్ణమాచార్య అనేక చలన చిత్రాలకు పాటలు రాశారు. ఆణిముత్యాల వంటి అనేక సినీ గేయాలు రచించి సినిమా పాటకు సాహిత్య గౌరవాన్ని తీసుకుని వచ్చారు. అంగారాన్ని, శృంగారాన్ని రంగరించుకున్న కవిగా సాహిత్యం రంగంలో పేర్గాంచిన దాశరథి వందలాది పాటలు రాశారు. తెలంగాణ ప్రాంతంలో పోరాట యోధుడిగా ఎంత పేరుందో సినిమా కవిగా కూడా దాశరథికి అంతే పేరు ఉంది. ఆధునిక తెలుగు సాహిత్యంలో ఆయనదో విశిష్టశైలి. రచనలో వైవిధ్యం, గీతాల్లో మాధుర్యం తొణికిసలాడుతుంది. తెలుగు సినిమా పాటలను పరిపుష్టం చేసిన మహాకవుల్లో ఆయన ఒకరు. తెలుగు సినిమా పాటల్లో ప్రాసకు, భావానికీ అగ్రప్రాధాన్యం ఇచ్చిన కవి దాశరథి కృష్ణమాచార్యులు. దాశరథి రాసిన పాటలు పండితపామర జనరంజకంగా ఉండి శ్రోతలను అలరించేలా ఉంటాయి. తరాలతో సంబంధం లేకుండా మనుషుల్లో ఉండే సున్నితమైన భావాలు ఆయన రచనల్లో కనిపిస్తాయి. అందుకే ఆయన రాసిన పాటలు ఈనాటికీ వసివాడలేదు. అలాంటి అసలు సిసలైన సినీ కవుల కాలంలో దిగ్గజం లాంటివాడు దాశరథి. ఆయన పేరు చెబితే తెలంగాణ ఆత్మవిశ్వాసం తొణికిసలాడుతుంది. కవిత్వంలోనే కాదు, సినిమా పాటల్లోనూ ఉన్నత సాహిత్య విలువలకు పెద్దపీట వేసిన అద్భుత సాహితీ వేత్త దాశరథి. తెలంగాణ సాహిత్యంలో దాశరథిది బహుముఖ ప్రతిభ. 1961లో మనసు కవి ఆత్రేయ దర్శకత్వంలో వచ్చిన 'వాగ్దానం' సినిమాతో దాశరథి సినీకవిగా పరిచయమయ్యారు. ఇందులో ఆయన రాసిన 'నా కంటిపాపలో నిలిచిపోరా' పాట ఈనాటికీ తెలుగు సినిమా పాటల చరిత్రలో శిఖరస్థానంలో నిలిచిపోయింది. అదే ఏడాది దుక్కిపాటి మధుసూదనరావు నిర్మించిన 'ఇద్దరు మిత్రులు' చిత్రంలోని అన్ని పాటలు రాశారు. ఇక అప్పటి నుంచి సినీకవిగా దాశరథి స్థిరపడ్డారు. ఇద్దరు మిత్రులు సినిమాతో వెనుదిరిగి చూసుకోలేదు. 1961లో ఇద్దరు మిత్రులు సినిమాలో పాటలు రాయడంతో ఆయన సినీరంగ ప్రవేశం చేశారని కొందరి అభిప్రాయం. 'గోరింక గూటికే చేరావు చిలకా, గోదారి గట్టుంది గట్టు మీద సెట్టుంది..' లాంటి పాటలను ఇప్పటికీ చాలామంది ఆసక్తిగా వింటుంటారు. కొన్ని వందల పాటలను రచించి తెలుగు సినీ సాహిత్యానికి సేవచేశారు. ఇద్దరు మిత్రులు (1961), వాగ్దానం (1961), అమరశిల్పి జక్కన (1964), డాక్టర్ చక్రవర్తి (1964), దాగుడు మూతలు (1964), మూగ మనసులు (1964), నాదీ ఆడజన్మే (1964), ప్రేమించి చూడు (1965), ఆత్మగౌరవం (1966), నవరాత్రి (1966), శ్రీకృష్ణ తులాభారం (1966), వసంత సేన (1967), పూల రంగడు (1967), నిండు మనసులు (1967), కంచుకోట (1967), పట్టుకుంటే పదివేలు (1967), రంగులరాట్నం (1967), బంగారు గాజులు (1968), రాము (1968), బందిపోటు దొంగలు (1968), ఆత్మీయులు (1969), బుద్ధిమంతుడు (1969), భలే రంగడు (1969), మాతృ దేవత (1969), మూగ నోము (1969), ఇద్దరు అమ్మాయిలు (1970), చిట్టి చెల్లెలు (1970), అమాయకురాలు (1971), మనసు మాంగల్యం (1971), శ్రీమంతుడు (1971) ఇత్యాది అనేక చలనచిత్రాలలో దాశరథి కృష్ణమాచార్యులు వందలాది పాటలు రాశారు. ఇటు సినిమా పాటలతో అందరినీ అలరించారు. కానీ సినిమాలకు పాటలు రాయడం మొదలుపెట్టకముందే గొప్పకవిగా పేరు తెచ్చుకున్నారు. ఉన్నత సాహిత్య విలువలనున్న పాటలు ఎన్నో దాశరథి రచించారు. వాటిలో కొన్ని చక్కని పాటలు

ఇద్దరు మిత్రులు (1961) : ఖుషీ ఖుషీగా నవ్వుతూ చలాకి మాటలు రువ్వుతూ,

వాగ్దానం (1961) : నా కంటిపాపలో నిలిచిపోరా...నీవెంట లోకాల గెలవనీరా

అమరశిల్పి జక్కన (1964) : అందాల బొమ్మతో ఆటాడవా, పసందైన ఈరేయి నీదోయి స్వామి

డాక్టర్ చక్రవర్తి (1964) : ఓ ఉంగరాల ముంగురుల రాజ నీ హంగు చూసి మోసపోను లేర

దాగుడు మూతలు (1964) : గోరంక గూటికే చేరావు చిలకా గోరొంక కెందుకో కొండంత అలక

మూగ మనసులు (1964) : గోదారి గట్టుంది గట్టు మీద సెట్టుంది సెట్టుకొమ్మన పిట్టుంది పిట్టమనసులో ఏముంది

నాదీ ఆడజన్మే (1964) : కన్నయ్యా నల్లని కన్నయ్యా నిను కనలేని కనులుండునా

ప్రేమించి చూడు (1965) :అది ఒక ఇదిలే అతనికి తగులే సరికొత్త సరసాలు సరదాలు

ఆత్మగౌరవం (1966) : ఒక పూలబాణం తగిలింది మదిలో తొలిప్రేమ దీపం వెలిగిందిలే నాలో వెలిగిందిలే

నవరాత్రి (1966) : నిషాలేని నాడు హుషారేమి లేదు ఖుషీ లేని నాడు మజాలేనే లేదు

శ్రీకృష్ణ తులాభారం (1966) : ఓ చెలి కోపమా అంతలో తాపమా సఖీ నీవలిగితే నేతాళజాల

వసంత సేన (1967) : కిలకిల నగవుల నవమోహిని ప్రియకామినీ సాటిలేని సొగసుల గజగామినీ

పూల రంగడు (1967) : నీవు రావు నిదురరాదు, నిలిచిపోయె యీ రేయి

నిండు మనసులు (1967) : నీవెవరో నేనెవరో నీలో నాలో నిజమెవరో

కంచుకోట (1967) : ఈ పుట్టినరోజు, నీ నోములు పండినరోజు, దివిలో భువిలో కనివిని ఎరుగని అందాలన్ని అందేరోజు

పట్టుకుంటే పదివేలు (1967) : తల్లివి తండ్రివి నీవే మమ్ము లాలించి పాలించ రావా దేవా

రంగులరాట్నం (1967) : కనరాని దేవుడే కనిపించినాడే నడిరేయి ఏ జాములో స్వామి నినుచేర దిగివచ్చునో

బంగారు గాజులు (1968) : విన్నవించుకోనా చిన్నకోరికా ఇన్నాళ్ళు నామదిలో వున్న కోరిక

రాము (1968) : రారా కృష్ణయ్యా రారా కృష్ణయ్యా దీనులను కాపాడ రారా కృష్ణయ్యా

బందిపోటు దొంగలు (1968) : విరిసిన వెన్నెలవో పిలిచిన కోయిలవో తీయని కోరికవో చెలీ చెలీ నీవెవరో

ఆత్మీయులు (1969) : మదిలో వీణలు మ్రోగె ఆశలెన్నొ చెలరేగె కలనైన కనని ఆనందం ఇలలోన విరిసె ఈనాడె

బుద్ధిమంతుడు (1969) : నను పాలింపగ నడచీ వచ్చితివా, మొర లాలింపగ తరలీ వచ్చితివా గోపాలా

భలే రంగడు (1969) : నిన్న నాదే నేడు నాదే రేపు నాదేలే ఎవరేమన్నా ఎన్నటికైనా గెలుపు నాదేలే

మాతృ దేవత (1969) : మనసే కోవెలగా మమతలు మల్లెలుగా నిన్నే కొలిచెదరా నన్నెన్నడు మరువకురా కృష్ణా

మూగ నోము (1969) : ఈవేళ నాలో ఎందుకో ఆశలు నిజమైనా కలయైనా నిరాశలో ఒకటేలే

ఇద్దరు అమ్మాయిలు (1970) : పువ్వులో గువ్వలో వాగులో తీవెలో అంతట నీవేనమ్మా అన్నిట నీవేనమ్మా

చిట్టి చెల్లెలు (1970) : మంగళగౌరి మముగన్న తల్లి మా మనవి దయతో వినవమ్మా

అమాయకురాలు (1971) : పాడెద నీ నామమే గోపాలా హృదయములోనే పదిలముగానే నిలిపితి నీ రూపమేరా

మనసు మాంగల్యం (1971) : ఆవేశం రావాలి ఆవేదన కావాలి ఏ శుభ సమయంలో ఈ కవి హృదయంలో

సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025





'మా కంట్రోల్ లో లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్ లైలా' అని విజ్ఞప్తి చేశారు విశ్వక్‌సేన్. ఆయన హీరోగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో షైన్ స్క్రీన్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించిన చిత్రం లైలా. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నటుడు పృథ్వీరాజ్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. దానిపై విశ్వక్‌సేన్, నిర్మాత సాహు గారపాటి ప్రెస్‌మీట్ నిర్వహించి వివరణ ఇచ్చారు.

హీరో విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇప్పటి వరకూ సినిమా ప్రమోషన్స్ చాలా పాజిటివ్‌గా జరిగింది. టీజర్, ట్రైలర్, పాటలకు మంచి రెస్పాన్స్ వచ్చింది. వేరే చిత్రాల షూటింగ్స్‌కు కొన్ని రోజులు బ్రేక్ ఇచ్చి ఈ సినిమా ప్రమోషన్స్‌పైనే దృష్టి పెట్టాను. ఎందుకంటే ఇది నాకెంతో స్పెషల్. ఇందులోని లేడీ గెటప్పు కోసం మానసికంగా హార్డ్ వర్క్ చేశాను. ఫిబ్రవరి 14న ఉదయమే 'లైలా' హెచ్‌డీ ప్రింట్ లింక్ పెడతామంటూ సోషల్ మీడియాలో బెదిరిస్తున్నారు. 'వీడి ఖాతాలో ఇంకొకడు బలి పాపం' అంటూ కామెంట్లు పెడుతున్నారు. బాయ్‌కాట్ లైలా అంటూ 25 వేల ట్వీట్లు వేశారు. నేనెందుకు బలి కావాలి సర్? 100మందిలో ఒకడు తప్పు చేస్తే 99 మందిని మనం ఎలిమినేట్ చేసేద్దామా? సినిమా వాళ్లం కదా.. ఈజీ టార్గెట్ అయిపోతామా? అని అనిపిస్తోంది. ఆ కామెంట్స్ చేసిన వ్యక్తి అనుభవమంత ఉండదు నా వయసు. ఆ వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు నేను, ప్రొడ్యూసర్.. చిరంజీవిని ఆహ్వానించడానికి వెళ్లాం. ఆయన ఏం మాట్లాడాడో ఇంటికి తిరిగి వెళ్లేంత వరకూ మాకు తెలియదు. సినిమాలో మేం అలాంటి సన్నివేశం పెట్టలేదు. ఆయన మాట్లాడిన దానికి మాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన మీద కోపం మా సినిమాపై చూపించడం న్యాయమా? సినిమా కోసం చాలా కష్టపడ్డాం. సినిమా విడుదలకాక ముందే చంపేయకండి. ఈవెంట్ లో ఎవరు ఏం మాట్లాడతారో మా కంట్రోల్ లో వుండదు. మా ఎదురుగా ఇది జరిగుంటే అప్పుడే మైక్ తీసుకునేవాళ్లం. నాకు సినిమా రిలీజ్ ముఖ్యం. నా సినిమా రిలీజ్ అయ్యేవరకు సపోర్ట్ చేయండని కోరుతున్నాను.మా కంట్రోల్ లో లేకుండా ఒక వ్యక్తి చేసిన తప్పుకి మా సినిమాని బలి చేయకండి. ఇది మా కైండ్ రిక్వెస్ట్. ఇది మా సినిమా ఈవెంట్ లో జరిగింది. ఆ వ్యక్తికి నాకు ఎలాంటి సంబంధం లేదు. ఆయన కేవలం సినిమాలో నటించాడు. సారీ చెబితేనే కూల్ డౌన్ అవుతారని భావిస్తే నేను క్షమాపణలు కోరుతున్నాను. దయచేసి సినిమాని మాత్రం చంపకండి. ప్లీజ్ సపోర్ట్ లైలా' అని కోరారు.

ఈ మధ్య కాలంలో సెలబ్రెటీలు ఏది మాట్లాడినా అది ఒక పెద్ద సెన్సేషన్ అయిపోతుంది. అందుకే ఆచి తూచి మాట్లాడాలి అంటున్నారు. అందులోనూ మెగా కాంపౌండ్‌లో అయితే ఈ ధోరణి మరి కాస్త ఎక్కువగానే కనబడుతుంది. టాలీవుడ్ సీనియర్ నిర్మాత అల్లు అరవింద్ మీడియా ముందుకు వచ్చారు. ఓ ఈవెంట్ లో తాను రామ్ చరణ్ స్థాయి తగ్గించేలా మాట్లాడానని తనను ట్రోల్ చేస్తున్నారని తెలిపారు. రామ్ చరణ్ ను ఉద్దేశపూర్వకంగా తాను ఏమీ అనలేదని స్పష్టం చేశారు. దిల్ రాజు పరిస్థితిని వివరించే క్రమంలో తాను మాట్లాడిన మాటలు మరోలా అర్థం చేసుకున్నారని అల్లు అరవింద్ వివరణ ఇచ్చారు.

“రామ్ చరణ్ స్థాయిని తగ్గించేలా మాట్లాడానంటూ నన్ను ట్రోల్ చేస్తున్నారు... ఇది మీ అందరికీ తెలుసు. ఇదే అంశంపై ఇటీవల ఓ సీనియర్ జర్నలిస్టు ప్రశ్నిస్తే... ఇప్పుడు తగిన సమయం కాదు, తర్వాత మాట్లాడతాను అని చెప్పాను. ఇవాళ పబ్లిక్ కు నేను చెప్పాలనుకుంటుంది ఏమిటంటే... ఆ రోజు దిల్ రాజును వేదికపై ఆహ్వానిస్తూ... ఆయన వారం రోజులుగా ఇన్ కమ్ ట్యాక్సు వ్యవహారాలు, కష్టాలు, నష్టాలు అనుభవించారు అని పరిచయం చేయడానికి యథాలాపంగా ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చింది. అవి ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు కాదు. దానికి మెగా అభిమానులు చాలా ఫీలయ్యారు... నన్ను ట్రోల్ చేశారు. చరణ్ నా కొడుకులాంటివాడు... నాకున్న ఏకైక మేనల్లుడు.... అతడికున్న ఏకైక మేనమామని.... అందుకే ఎంతో భావోద్వేగంతో చెబుతున్నాను... ప్లీజ్, ఇక ఆ విషయం వదిలేయండి. చరణ్, నాకు మధ్య ఒక అద్భుతమైన అనుబంధం ఉంది.





సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

www. suryaa.com

శుక్రవారం 14 ఫిబ్రవరి 2025



విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, అత్యధిక వసూళ్ళు సాధించిన మొదటి తెలుగు రిజినల్ చిత్రంగా చరిత్ర సృష్టించి సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ విక్టరీ వేడుకని నిర్వహించింది. దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు ఈ వేడుకుకు అతిథిగా హాజరయ్యారు. డైరెక్టర్ హరీష్ శంకర్, వశిష్ట, వంశీపైడిపల్లి స్పెషల్ గెస్ట్ లు గా హాజరయ్యారు. ఈ వేడుకలో నిర్మాతలు చిత్ర యూనిట్ తో పాటు ఎగ్జిబిటర్స్ డిస్ట్రిబ్యూటర్స్ కి షీల్డ్స్ అందించారు.

విక్టరీ వేడుకలో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. మీరంతా ఈ వేడుకకు రావాడం చాలా సంతోషంగా వుంది. ఇండస్ట్రీ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'ని సెలబ్రేట్ చేసుకోవడం ఆనందంగా వుంది. ఓ మంచి దేవుడా.. నేను అడగకుండానే కలియుగ పాండవులు సినిమా ఇచ్చావు. నేను అడగకుండానే చాలా హిట్లు ఇచ్చావు. చంటి లాంటి సినిమా ఇచ్చి పెద్ద బ్లాక్ బస్టర్ చేశావు(నవ్వుతూ) ప్రేమించుకుందాం రా, బొబ్బిలిరాజా, సీతమ్మవాకిట్లో, గణేష్, లక్ష్మీ,తులసి, రాజా ఇలా ఎన్నో ఇచ్చావు. **2000** లో మళ్ళీ ఒక ఇండస్ట్రీ హిట్ కలిసుందాంరా ఇచ్చావ్. **2025**లో ఏం ఆడకుండా సైలెంట్ గా ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చావు. ఇది కలా నిజమా తెలియడం లేదు. అభిమానులు ప్రేక్షకులు ఇండస్ట్రీలో వున్నవారంతా కోరుకోవడం వలనే ఇది సాధ్యపడిందని భావిస్తున్నాను. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ ఇచ్చిన అందరికీ థాంక్ యూ. ఈ సినిమా బిగినింగ్ నుంచి చాల ఎంజాయ్ చేశాను. మా గురువు గారు రాఘవేంద్రరావు మంచి ఫ్యామిలీ ఫిల్మ్ చేయ్ పెద్ద హిట్ అవుతుందని చెప్పేవారు. ఆయన నమ్మకం నిజమైయింది. నా ఫ్యాన్స్ ఫ్యామిలీ ఆడియన్స్ ఈ సినిమా చాలా గొప్పగా ఆదరించారు. మీ ప్రేమ అభిమానం ఎప్పుడూ కావాలి. పదేళ్ళుగా సినిమా చూడని ఆడియన్స్ కూడా థియేటర్స్ కి వెళ్లి ఈ సినిమా చూడటం చాలా ఆనందాన్ని ఇచ్చింది. అనిల్ అద్భుతమైన పనితీరు కనబరిచాడు, **2027**లో మళ్ళీ సంక్రాంతికి వస్తాం. రికార్డులు కాదు.. మంచి ఎంటర్ టైన్మెంట్ ఫిలిమ్స్ తో ఆడియన్స్ ఎంజాయ్ చేసేలా చూడటం నాకు ఇష్టం. అందరికీ థాంక్ యూ' అన్నారు.

దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు మాట్లాడుతూ..ఈ సినిమాని వెంకటేష్ క్యారెక్టర్ లో వుండి చూశాను. హీరోయిన్స్ కోసం ఎక్కువ ఎంజాయ్ చేశాను(నవ్వుతూ). భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. ఇది వెంకటేష్ విక్టరీ. దిల్ రాజు అనిల్ కాంబినేషన్ అన్ని హిట్స్. ఏ ఫర్ అనిల్. ఈ సినిమాతో అంతులేని ఆనందం ఇచ్చే అనిల్ అయ్యాడు. అనిల్ ఇలాంటి వినోదాత్మక సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను' అన్నారు.

హీరోయిన్ మీనాక్షి మాట్లాడుతూ.. ఆడియన్స్ కి థాంక్ యూ ఈ సినిమాలో  పార్ట్ కావడం చాలా ఆనందంగా వుంది. థాంక్ యూ వెంకటేష్ గారు. టీం అందరికీ థాంక్ యూ. ఈ సినిమాని చాలా ఎంజాయ్ చేశాను. అన్నారు.

హీరోయిన్ ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ.. ఈ సినిమా విజయం చాలా ప్రత్యేకం. ఇలా షీల్డ్ తీసుకుని మాట్లాడడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాకి విజయం అందించిన ఆడియన్స్ కి థాంక్యూ. వెంకటేష్ గారి చాలా మిస్ అవుతాను. ఇది నాకు చాలా స్పెషల్ ఫిలిం'అన్నారు.



స్వేచ్ఛ దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com



తనదైన అందం, నట ప్రతిభ, వేడెక్కించే నృత్య భంగిమలతో సన్నీలియోన్ బాలీవుడ్ లో కొన్నేళ్ల పాటు తన హవా కొనసాగించింది. దీపం ఉండగానే అన్న చందంగా.. క్రేజ్ ఉన్నప్పుడే సొంత వ్యాపారాల్లోకి ప్రవేశించి అక్కడ భారీ పెట్టుబడులను పెట్టింది. ప్రస్తుతం సన్నీలియోన్ %-%స్టార్ స్టక్%-% కంపెనీలు దినదినప్రవర్ధమానంగా ఎదుగుతోంది. సన్నీలియోన్ కంపెనీ స్టార్ స్టక్ - సౌందర్య ఉత్పత్తులకు మార్కెట్లో మంచి గిరాకీ ఏర్పడింది. దీంతో భారీగా లాభాల్ని అందుకుంటోంది సన్నీ. అయితే అంతకంతకు విస్తరిస్తున్న తన వ్యాపార వాణిజ్య కార్యకలాపాల కోసం విశాలమైన ఆఫీస్ స్థలం అవసరం పడింది. దీంతో సన్నీలియోన్ ఏకంగా 8 కోట్ల పెట్టుబడితో ముంబైలోని ఓషివారా ప్రాంతంలో ఆఫీస్ స్థలాన్ని కొనుగోలు చేసిందని తెలుస్తోంది. ఈ కార్యాలయం వీర్ గ్రూప్ వాణిజ్య ప్రాజెక్ట్ అయిన వీర్ సిగ్నేచర్‌లో ఉంది. ఈ ప్రాపర్టీలో మూడు కార్ పార్కింగ్ స్థలాలు ఉన్నాయి. ఆనంద్ కమల్‌నాయన్ పండిట్, రూప ఆనంద్ పండిట్ యాజమాన్యంలోని ఐశ్వర్య ప్రాపర్టీ అండ్ ఎస్టేట్స్ నుండి ఆమె దానిని కొనుగోలు చేసింది. పండిట్ లు బాలీవుడ్ లో సినీనిర్మాతలుగాను ప్రసిద్ధి చెందారు. స్క్వేర్ యార్డ్స్ పత్రాల ప్రకారం.... కరెన్‌జిత్ కౌర్ వెబర్ అలియాస్ సన్నీ లియోన్ ముంబైలోని ఓషివారాలో రూ.8 కోట్లకు ఆఫీస్ స్థలాన్ని కొనుగోలు చేసిందని కన్ఫామ్ అయింది. లోఖండ్‌వాలా కాంప్లెక్స్ సమీపంలో ఇది ఉంది. ఓషివారా ప్రధాన రోడ్లు, ముంబై మెట్రోతో బాగా అనుసంధానమై ఉన్నందున అత్యధిక డిమాండ్ ఉన్న స్థలం ఇది. . ఆస్తిలో మూడు కార్ పార్కింగ్ స్థలాలు కూడా ఉన్నాయి.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025




సినిమా ఇండస్ట్రీలో హీరోయిన్స్ కు భారీగా డిమాండ్ ఉంటుంది. ఒకొక్క సినిమాకు కొంతమంది మూడు నుంచి నాలుగు కోట్లు తీసుకుంటున్నారు. మరికొంతమంది 10 నుంచి 20కోట్ల వరకు కూడా తీసుకుంటున్నారు. అలాగే స్పెషల్ సాంగ్స్ కు కూడా భారీగానే డిమాండ్ చేస్తున్నారు. ఈ బ్యూటీ ఒక్క సాంగ్ కు ఏకంగా రెండు కోట్లకు పైగా వసూల్ చేస్తుంది. సినిమా తారల డిమాండ్ రోజు రోజుకు పెరిగిపోతుంది. ఇప్పుడు ఒకొక్కరు కోట్ల రూపాయిలు రెమ్యునరేషన్ తీసుకుంటున్నారు. హీరోయిన్స్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ లోనూ నటిస్తూ కోట్లు డిమాండ్ చేస్తున్నారు. స్టార్ డమ్ ను బట్టి రెమ్యునరేషన్ అందుకుంటున్నారు అందాల భామలు. అలాగే పై ఫొటోలో కనిపిస్తున్న ముద్దుగుమ్మ కూడా.. చాలా మందిలానే ఈ చిన్నది కూడా ఇండస్ట్రీకి రాక ముందు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. పడరాని పాట్లు పడింది. మొత్తానికి సక్సెస్ అయ్యింది. ఇప్పుడు కోట్లల్లో రెమ్యునరేషన్ అందుకుంటుంది. ఇంతకూ ఈ బ్యూటీ ఎవరో తెలుసా.? తన అందంతో దేశాన్నే ఊపేసింది ఆమె. చూడచక్కని రూపంతో ఆకట్టుకునే ఆ భామ డాన్స్‌ల్లో తోపు ఎవరో గుర్తుపట్టారా.? స్టేజ్ పై ఆమె డాన్స్ చేస్తే అలా చూస్తూ ఉండిపోవాల్సిందే. ఆ బ్యూటీ మన రెబల్ స్టార్ ప్రభాస్ తో ఆడిపాడింది. ఆమె మరెవరో కాదు నోరా ఫతేహి. బాలీవుడ్ ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది నోరా ఫతేహి. నోరా ఫతేహికి దేశవ్యాప్తంగా అభిమానులు ఉన్నారు.

సినిమా ప్రత్యేక అనుబంధం
నేటి దినపత్రిక
సూర్య చిత్ర
www. suryaa.com
శుక్రవారం 14 ఫిబ్రవరి 2025





ప్రజక్తా దుసేనీ

సూర్య చిత్ర
www. suryaa.com



దేవర బ్యూటీ జాన్వీకపూర్ తరచుగా వార్తలలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో జాన్వీకపూర్ తరచుగా తిరుమలకు వెళ్తుంటారు. ఆమెకు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అంటే ఎంతో భక్తి. అందుకే వీలు చిక్కినప్పుడల్లా తిరుమలకు వెళ్తుంటారు. తిరుమలలోని ఆధ్యాత్మిక వాతావరణం తనను ఎంతగానో కట్టిపాడేస్తాయని జాన్వీకపూర్ చెబుతారు. గతంలో జాన్వీకపూర్ తిరుమలలో తన ఫ్రెండ్స్ తో, ఫ్యామిలీ వాళ్లతో తిరుమలకు వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. ఇదిలా ఉండగా.. ఈ దేవర బ్యూటీ ఇటీవల పెళ్లి చేసుకుని తిరుమలలో సెటిల్ అవ్వాలనుందని, ముగ్గురు పిల్లల్ని కంటానని, వెంకటేశ్వరుడి కీర్తనలు వింటూ హ్యాపీగా జీవితం గడపాలని ఉందని అన్నారు. అంతే కాకుండా.. అరటి ఆకులో భోజనం చేయాలని ఉందని కూడా వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో జాన్వీకపూర్ చేసిన వ్యాఖ్యలు సామాజిక మాధ్యమాలలో తెగ వైరల్ గా మారాయి. దీనిపై సోషల్ మీడియాలో చర్చ నడిచిందని చెప్పుకొవచ్చు. ఈ క్రమంలో జాన్వీ తాజాగా , తిరుమలలో భూమిని కొన్నారని వార్తలు తాజాగా వైరల్గా మారాయి.



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా సోదరుడు, సిద్ధార్థ్ చోప్రా వివాహం ఇటీవల ముంబైలో ఘనంగా జరిగింది. టాలీవుడ్‌కు చెందిన సినీ నటి నీలమ్ ఉపాధ్యాయ మెడలో ఆయన మూడు ముళ్లు వేశాడు. ఓ డేటింగ్ యాప్‌లో వీరిద్దరి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి.. పెద్దల అంగీకారంతో పెళ్లికి దారితీసింది. సిద్ధార్థ్ - నీలమ్ పెళ్లికి తన భర్త నిక్ జోనాస్‌తో కలిసి సందడి చేశారు ప్రియాంక చోప్రా. ఈ ఈవెంట్‌లో ఓ నెక్లెస్ హాట్ టాపిక్‌గా మారింది. ఈ వివరాల్లోకి వెళితే..నీలమ్ ఉపాధ్యాయ మిస్టర్ 7 సినిమాతో తెలుగు తెరపై ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత యాక్షన్ త్రీడీ, పండుగలా వచ్చాడు, తమాషా సినిమాలలో నటించింది. కానీ ఈమెకు ఈ సినిమాలేవి బ్రేక్ తీసుకురాలేదు. అయినప్పటికీ అవకాశాల కోసం ట్రై చేసిన ఈ ముద్దుగుమ్మ.. తమిళ, కన్నడ చిత్రాల్లోనూ నటించింది. ఆ తర్వాత ఆఫర్లు లేక ఎలాగోలా బండి నెట్టుకోస్తోంది. ఈ క్రమంలో సిద్ధార్థ్ చోప్రాతో పరిచయం పెళ్లికి దారి తీసింది.



హర్ష గంగవరపు, లతా విశ్వనాథ్, ఇనయ సుల్తాన ప్రధాన పాత్రల్లో ఏకైవ హెూమ్స్ ప్రై.లి. బ్యానర్ మీద సూర్యదేవర రవీంద్రనాథ్ (చిన్న బాబు), రమేష్ బాబు కోయ నిర్మించిన చిత్రం 'మదం'. ఈ చిత్రానికి వంశీ కృష్ణ మల్లా దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని మార్చి 14న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ క్రమంలో మూవీకి సంబంధించిన టీజర్‌ను తండేల్ సినిమాతో పాటుగా థియేటర్లలో యాడ్ చేశారు. ప్రస్తుతం మదం మూవీ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తోంది. దీంతో చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ టీజర్ సక్సెస్ అయిన సందర్భంగా యూనిట్ మాట్లాడుతూ..

డైరెక్టర్ వంశీకృష్ణ మల్లా మాట్లాడుతూ.. 'మా మదం సినిమా మార్చి 14న రిలీజ్ కాబోతోంది. ఈ చిత్రానికి పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మా నిర్మాత రమేష్ గారు ఇచ్చిన కథను చూసినప్పుడు నాకు చాలా భయమేసింది. ఇంతటి రా, రస్టిక్ సినిమా తెలుగులో రావడం అరుదు. తమిళ్, మలయాళీ భాషల్లో ఇలాంటి కంటెంట్ వస్తుంటుంది. మదం కథ నాకు చాలా నచ్చింది. ఇలాంటి క్లైమాక్స్ ఇప్పటి వరకు ఇండియన్ సినీ హిస్టరీలో రాలేదు. ఈ మూవీని చూడాలంటే చాలా గుండె ధైర్యం కావాలి' అని అన్నారు.

రైటర్ రమేష్ బాబు కోయ మాట్లాడుతూ.. 'నా కథను ఇంత అద్భుతంగా తీసిన వంశీకృష్ణకు థాంక్స్. మాకు ఈ ప్రయాణంలో సహకరించిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. టీజర్‌ను ఇంత బాగా ఆదరిస్తున్న ఆడియెన్స్‌కు ధన్యవాదాలు' అని అన్నారు.

ఇనయ సుల్తానా మాట్లాడుతూ.. 'నాకు నెగెటివ్ పాత్రలు చేయడమంటే ఇష్టం. మదం చిత్రంలో నేను చాలా ఇంపార్టెంట్ కారెక్టర్‌ను చేశాను. మా డైరెక్టర్ వంశీ గారు సినిమాను అద్భుతంగా తీశారు. నా క్లిష్ట పరిస్థితుల్లో వంశీ గారు సపోర్ట్‌గా నిలిచారు. నేను బాగా నటించడానికి ఆయనే కారణం. లత నాకు మంచి స్నేహితురాలు. హర్ష చాలా రియలిస్టిక్‌గా నటించాడు. సినిమా అద్భుతంగా వచ్చింది. మార్చి 14న సినిమా రాబోతోంది. అందరూ చూడండి' అని అన్నారు.

హర్ష గంగవరపు మాట్లాడుతూ.. 'మదం సినిమాకు కథే హీరో. ఇందులో హై ఎమోషన్స్ ఉంటాయి. కథ చాలా బాగుంటుంది. దానికి తగ్గ పాత్రలు అందరికీ పడ్డాయి. అన్ని కారెక్టర్స్ బాగుంటాయి. నటించే స్కోప్ అందరికీ దొరికింది. మా రమేష్ గారి కథ, వంశీ గారి మేకింగ్ అద్భుతంగా ఉంటుంది. అందరికీ మా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను' అని అన్నారు.

లతా విశ్వనాథ్ మాట్లాడుతూ.. 'నా నిజ జీవితంలో దగ్గరగా ఉండే పాత్రను పోషించాను. అందుకే నాకు ఎక్కడా కష్టంగా అనిపించలేదు. నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. నా ఫ్రెండ్ ఇనయతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. హర్షతో నటించడం సంతోషంగా ఉంది. మా సినిమా మార్చి 14న రాబోతోంది. అందరూ సపోర్ట్ చేయండి' అని అన్నారు.



పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ మోస్ట్ ఎవైటెడ్ 30వ మూవీ 'మజాకా' హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. త్రినాధ రావు నక్కిన దర్శకత్వం వహించిన ఈ మూవీ టీజర్ హిలేరియర్స్ ఎంటర్టైమెంట్ ని అందించింది. ఈ చిత్రం ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ ల కొలాబరేషన్ లో రాజేష్ దండా నిర్మిస్తున్నారు. సహ నిర్మాత బాలాజీ గుత్తా. రీతు వర్మ హీరోయిన్ గా నటిస్తున్న మజాకాలో రావు రమేష్ అన్షు కూడా కీలక పాత్రల్లో నటించారు.

ఈ చిత్రానికి లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. మొదటి సింగిల్ బ్యాచులర్స్ ఆంథమ్ సూపర్ హిట్ అయింది. ఇప్పుడు విడుదలైన సెకండ్ సింగిల్ బేబీ మా చార్ట్ బస్టర్ లవ్ సాంగ్. ఈ పాటలో సందీప్ కిషన్ ప్రేమలో పడిన కథను బ్యూటీఫుల్ గా చూపించారు.

ఈ పాట సందీప్ తండ్రి రావు రమేష్, అన్షు ప్రేమకథను కూడా ప్రెజెంట్ చేస్తోంది. ట్రాక్ సెకండ్ పార్ట్ లో ఆమె తనను వివాహం చేసుకోవాలని ఎంచుకుంటే జీవితం ఎంత అద్భుతంగా ఉంటుందో హీరో నమ్మకంగా చెబుతాడు. వారి జీవితాలు ప్రతిరోజూ వాలెంటైన్స్ డే లాగా ఉండాలని కోరుకుంటాడు.


MASS KA DAS
VISHWAKSEN


MUSIC ON
300
STONE ISLAND


SHIVA SHIVA
SHANKARAA

సినిమా ప్రత్యేక అనుబంధం

# సూర్య చిత్ర

www. suryaa.com



ఆకాంక్ష శర్మ